మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :265 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 23-02-2025 పేజీలు :4 వెల : 2రూ

## పూర్తి సహకారం అందిస్తాం..



శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం పనుల్లో అపశ్రుతి చేసుకుంది. టన్నెల్ పైభాగం ఒక్కసారిగా కృంగిపోయింది. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎడమవైపు సొరంగం 14 కిలోమీటర్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది. 42 మంది కార్మికులను సురక్షితంగా బయటకు రాగా.. 13 మందికి గాయాలయ్యాయి. మరో 8 మంది లోపల చిక్కుకున్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరా తీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ప్రధాని మోదీకి వివరించారు సీఎం రేవంత్ రెడ్డి. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి తెలిపారు. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధానికి సీఎం రేవంత్ వివరించారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు ప్రధాని మోదీ ఐదేళ్ల సుధీర్ఘ విరామం తరువాత తిరిగి ఈ మధ్యే ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల కిందటే ఈ ప్రాంతంలో పనులు చేపట్టారు. అయితే ఉదయం 8.20 గంటల సమయంలో సొరంగమార్గం దగ్గర టన్నెల్ బోర్ మిషన్ బురదలో చిక్కుపోయింది. సుమారు మూడు మీటర్ల మేర సిమెంట్ సెగ్మెంట్స్ కుంగిపోయాయి. దీంతో కార్మికులు, సిబ్బంది లోపలే చిక్కుకుపోయారు. టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోగా అధికారులు దానిని పునరుద్ధరించారు. టన్నెల్ 14వ కిలోమీటర్ వద్ద నాలుగు అడుగుల మేర నీరు చేరింది. దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. లోపల ఉన్నవారికి రక్షించేందుకు కేంద్ర ఆర్మీని సాయం కోరింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తామని సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ తెలిపారు. లోపల ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## అప్పుడు ఉత్తరాఖండ్, ఇప్పుడు తెలంగాణ...



తెలంగాణ లోని దోమల పెంట వద్ద జరిగిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రమాదం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రమాదం గతంలో ఉత్తరాఖండ్‌లో జరిగిన టన్నెల్ ప్రమాదాన్ని గుర్తు చేస్తుంది. 2023 నవంబర్ 12న ఉత్తరకాశిలో నిర్మాణంలో ఉన్న సిల్క్యారా సొరంగంలో 41 మంది కార్మికులు చిక్కుకున్నారు. ఆ క్రమంలో సొరంగం కూలిన 17 రోజుల తర్వాత వారిని కాపాడటం విశేషం. సొరంగంలోని సిల్కారా విభాగంలో 60 మీటర్ల దూరంలో శిథిలాలు పడిపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. వెంటనే అక్కడి ప్రభుత్వం అప్రమత్తమై, చిక్కుకున్న కార్మికులకు ఆక్సిజన్, నీరు, విద్యుత్, ప్యాక్ చేసిన ఆహారం అందించేందుకు చిన్న స్టీల్ పైపుల ద్వారా సహాయక

## తెలంగాణలో కొలువుల జాతర.. ఆ ఫైల్‌పై సీతక్క సైన్



హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

## 3 రాష్ట్రల్లో మోదీ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన ఆదివారం మొదలవుతుంది. మధ్యప్రదేశ్ బీహార్ అసోంరాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన సాగుతుంది. మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన చేస్తారు. ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను సోమవారంనాడు ప్రారంభిస్తారు. అసోంలో జుమోయిర్ బినాందిని కార్యక్రమంలో పాల్గొంటారు. అసోంలో టీ పరిశ్రమ,

2లో

## కులగణనపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర. సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్: కులగణన ప్రక్రియ నిర్వీర్యం చేసేలా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. కులగణనపై కోర్టుల్లో కేసులు వేసే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాటిచ్చారని తెలిపారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని చెప్పారు. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశామని తెలిపారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారని అన్నారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారన్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారని.. కానీ తాము అలా చేయలేదని చెప్పారు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే అని ఆరోపించారు. ఎస్సీల్లో 56కులాలు ఉంటే 86కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారని మండిపడ్డారు. తాము చేసిన సర్వేను కొందరు తప్పుపడుతున్నారని... ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని అడిగారు. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే

## మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా శక్తికాంత దాస్



న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు.ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామాచేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయిట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైమాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర?పు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి

2లో



# అప్పుడు ఉత్తరాఖండ్, ఇప్పుడు తెలంగాణ...

పైపులను జొప్పించి

కార్మికులతో మాట్లాడేందుకు వాకీ టాకీ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసింది. 57 మీటర్ల వెడల్పున శిథిలాలు ఉండటంతో, పైపులను జొప్పించి వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. డ్రిల్లింగ్ సమయంలో రాళ్లు కూలడం వంటి కారణాలతో కార్మికులను రక్షించడం సవాలుగా మారింది. చిన్న చిన్న పైపుల ద్వారా కార్మికులకు ఆహారం, నీరు, మెడిసిన్ అందించారు. తద్వారా వారు ప్రాణాలతో ఉండగలిగారు. స్టీల్ పైపు ద్వారా చిన్న కెమెరాను లోపలికి పంపించి, చిక్కుకున్న కార్మికుల ముఖాలను చూసేలా చేశారు.

మట్టి తొలగింపు

ఆహారం, నీరు అందించడంతో కార్మికులు క్షేమంగా ఉన్నారు. నిరంతరం మాట్లాడేందుకు 'ల్యాండ్‌లైన్'ను ఏర్పాటు చేశారు. అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసేందుకు ఎండోస్కోపిక్ కెమెరాను కూడా ఉపయోగించారు. ఆ క్రమంలో 800 మిల్లీమీటర్ల పైపు ద్వారా కార్మికులను బయటకు తీసుకురావడానికి ర్యాట్ హోల్ మైనింగ్ చేపట్టి మట్టి తొలగింపు పనులను పూర్తి చేశారు. పలు రకాల అవాంతరాలు ఎదురైనా, రెస్క్యూ అపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. చివరకు 41 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

ఇక్కడ కూడా..

ఇప్పుడు తెలంగాణలోని శ్రీశైలం టన్నెల్ ప్రమాదం విషయంలో కూడా ఇలాంటి సహాయ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. తెలంగాణ టన్నెల్ ప్రమాదం ఉదయం 8 గంటలకు జరిగినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో 8.30 గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారు. అదే సమయంలో టన్నెల్లో ఓ వైపు నీరు లైక్ కావడంతో మట్టి కుంగిపోయి శబ్దం వచ్చింది. దీంతో టీబీఎం ఆపరేటర్ అప్రమత్తమై వెంటనే 42 మంది కార్మికులను అక్కడి నుంచి బయటకు తీసుకొచ్చారు.

కానీ బోరింగ్ పరిధిలో ఉన్న 8 మంది కార్మికులు మాత్రం బయటకు రాలేకపోయారు. ఈ క్రమంలో వారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు కూడా ఈ ప్రమాద ఘటనపై స్పందించారు. తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ సహా ఇతర అధికారులను ఆదేశించారు.

# కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పోడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు.

# 3 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

పారిశ్రామికీకరణ జరిగి 200 ఏళ్లు అయిన సందర్భంగా ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నారు.


మధ్యప్రదేశ్‌లో..పీఎం పర్యటన వివరాల ప్రకారం, 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్‌లి ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యహ్నం 2 గంటలకు బాగేశ్వర్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తారు. 24వ తేదీ ఉదయం 10 గంటలకు భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను ప్రారంభిస్తారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ అంతర్జాతీయ సంస్థలకు సంబంధించిన అధికారులు, ఇండియాకు చెందిన 300 మందికి పైగా ప్రముఖ పారిశ్రామిక నేతలు తదితరులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారు.

బీహార్‌లో...ప్రధాని 24వతేదీ ఉదయం 2.15 గంటలకు బీహార్‌లోని భాగల్‌పూర్ చేరుకుంటారు. పీఎం కిసాన్ స్కీమ్ 19వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను విడుదల చేస్తారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం, జాతికి అంకితం చేయడం చేస్తారు.

అసోంలో.. ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు. మెగా ఝుమోయిర్ 2025 ప్రోగ్రాంలో పాల్గొంటారు. 25వతేదీ ఉదయం 10.45 గంటలకు గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025లో పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు, పెట్టుబడిదారులు, విధాననిర్ణేతలు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్స్, విద్యార్థులు తదితరులు పాల్గొంటారు.

# గురుకుల్లో వాకర్స్ కోసం మట్టి పోయించిన పావని జంగయ్య

ఘట్కేసర్ ఫిబ్రవరి 22 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల్ కాలేజీలో వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ అభ్యర్థన మేరకు రెండు టిప్పర్ల మట్టిని పోయించిన మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అభ్యర్థన మేరకు రెండు టిప్పర్లు మట్టి పోయించిన పావని జంగయ్యకు మరియు 10 వార్డ్ మాజీ కౌన్సిలర్ శశికళ దేవేందర్ ముదిరాజు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.



# కులగణనపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర. సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

చేశామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీ అని చెప్పుకుంటారని.. .2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టాలని కోరారు. బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందని ఆ సర్వే వివరాలు బయట పెట్టడం లేదని ధ్వజమెత్తారు. ప్రతీ రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తే దేశం మొత్తం చేయాల్సి వస్తుందని అన్నారు. బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలేదని ప్రశ్నించారు. 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయపట్టుకుందని విమర్శించారు. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదని అన్నారు. కేసీఆర్ నాలుగు కేటగిరీల్లో లెక్కలు తీస్తే తాము ఐదు కేటగిరీల్లో వివరాలు తీసుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీటహా :పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి హానియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గులమోహర్ పార్క్ కాలనీ, నేతాజీ నగర్, గోపన్ పల్లిలో రూ.83 లక్షల 80 వేల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతో పాటు సీఎస్ఆర్ సహకారంతో హౌరహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను



చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హానాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజలు,ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక యాప్...... శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : తమ చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ సాయంతోనే ప్రజలు వారి సమస్యలపై తమకు పిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ మాధవ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మాధవ రెడ్డి పేరుతో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్బంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, జనసేన టీమ్‌తో నేరుగా సంప్రదించవచ్చని, తమ సమస్యలను తెలియజేసి, అవి జనసేన కోర్ టీమ్‌కు నేరుగా చేరేలా చేయవచ్చని మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు ,హాఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులుసుధాకర్, కోఆర్డినేషన్,శ్రవణ్ కుమార్,రవి తేజ, పాల్గొన్నారు.

# విద్య, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం.. డీటి నాయక్

## యువత లక్ష్యాన్ని నిర్ణయించుకొని క్రమశిక్షణతో ఉంటే విజయం వరిస్తుంది

పోచారం ఫిబ్రవరి 22 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీలో ప్రతి సంవత్సరం శివరాత్రి కి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఘట్కేసర్ మండలంలోని చాలామంది యువత ఈ క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్ లో పాల్గొంటారు, వారం రోజుల ఈ టోర్నమెంట్ జరుగుతుంది. అన్నజిగూడ లక్ష్మీనరసింహ కాలనీ లోని స్టార్ యూత్ యువతకు వారి సామర్థ్యాన్ని ప్రతిభను గుర్తించిన డిటి నాయక్ వారికి జెర్సీని బహుకరించారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోని, క్రమశిక్షణ, అంకిత భావం, కృషి చేస్తే విజయం తప్పకుండా దరి చేరుతుందని బిజెపి సీనియర్ నాయకుడు సామాజిక కార్యకర్త డిటి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతి ప్రతినిధి ఫిబ్రవరి 22: మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా , ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతి గదులకు వెళ్లి వారి స్నేహితులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, మిర్యాల మధు, చంద్రశేఖర్, సురేష్, లలిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శాసనమండలి బిజెపి అభ్యర్థి పులిసరోత్త ం గెలుపు కోసం ప్రచారం చేసిన బిజెపి పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని శనివారం పెద్దమడూర్ సింగరాజుపల్లి చిన్నమడూర్ ప్రభుత్వ పాఠశాలలో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ , మండల అధ్యక్షుడు పెద్ద గౌని రాజు, జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ, ఓబిసి మోర్చ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అంజయ్య, మడికొండ మహేష్, మైదం నాగేంద్ర, కారు పోతుల సందీప్, తదితరులు, పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై సృజన్ కుమార్




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలపరిధిలోని వాగు నుండి ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండలంలోని వాగు పరివాహక ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడకుండా దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలోని వాగు నుండి ఇసుక రవాణా జరుగకుండా ట్రాక్టర్లు వాగులోకి దిగకుండా ర్యాంపుల వద్ద కందకం తీసిన ఎస్సై సృజన్ కుమార్.వారి వెంట పోలీస్ సిబ్బంది యాకేశ్,తదితరులున్నారు.

# బ్లాక్ ఫంగస్ తో చితికిన బతుకులు

## పదివేల ఆర్థిక సహాయం అందజేసిన పదవ తరగతి మిత్రులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 22: తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తునికి ఉపేంద్ర శ్రీనివాస్ బ్లాక్ ఫంగస్ వ్యాధితో బాధపడుతూ వారి కుటుంబం గత నెల రోజులుగా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారు ఎంపిటిసిగా ఉన్న కాలంలో అనేకమంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించి పేదల ఆదుకున్న ఆమె ఈరోజు దిన స్థితిలో దాతల సహాయం కోసం దీనంగా ఎదురుచూడడం దురదృష్టకరం.అన్న అంటే నేనున్నా అని చెప్పి సాయం చేసే రాజకీయ నాయకులు ఎవరు పరామర్శించకపోవడం చాలా దారునాథ్ దారుణమైన విషయం అపర్ణ హస్తం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో శ్రీనివాస్ పదవ తరగతి స్నేహితులు కుటుంబానికి అండగా నిలిచి పదివేల రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబానికి శనివారం అందజేశారు. వారిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తూం బిక్షం



గోరోజు వీరాచారి దేవరపు వెంకన్న చిటుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సోమయ్య మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేత

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివరాత్రి సోమయ్య, శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో,విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి ఇంటి దగ్గరికి వెళ్లి, మృతి చెందిన శివరాత్రి సోమయ్య మృతదేహానికి నివాళులర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలోని, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య, జిల్లా నాయకుడు కాసారాపు ధర్మారెడ్డి, మండల నాయకులు బోనగిరి యాకస్వామి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు రసూల్, ఓడపల్లి రవీందర్, తోటకూరి పాండు కృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు,






## మార్చి 29 వరకు ప్రతి శనివారం ఆస్తి పన్ను పరిష్కారం :చందానగర్ సర్కిల్ డీసీ హౌ పి.మోహన్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం "ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం" కార్యక్రమాన్నిహౌ22 నుంచి 29 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు హౌచందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ హౌపి.మోహన్ రెడ్డి హౌతెలిపారు.ఈ సందర్భంగా హౌడిప్యూటీ కమీషనర్ హౌపి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఆస్తి పన్ను సమస్యలు, పునఃసమీక్షా అభ్యర్థనలు, ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా చెల్లింపుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరి చేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్మెంట్) సంబంధిత విషయాలు, ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమం ఫిబ్రవరి 22న, మార్చి 01, 8, 15, 22, 29 తేదీలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లో నిర్వహిస్తున్నామని, ఆస్తిపన్నుకు సంబంధించిన ఏవైనా సమస్యలున్న వారు చందానగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో పైన పేర్కొన్న తేదీలలో నిర్వహించు ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు తమకు సంభందించిన ఆస్తి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ల బకాయిలు చెల్లించి హైదరాబాద్ నగర హౌఅభివృద్ధికి తోడ్పడాలని డీసీ హౌకోరారు.

## మీలో అన్నను చూసుకుంటున్నాను! ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని ప్రశంసల వర్షం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ తనకు అన్నయ్య, గురువు లాంటి వారని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్ కంక్లేవ్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టోబ్గే మాట్లాడుతూ.."ఇండియా, భూటాన్ మధ్య బలమైన ఆధ్యాత్మిక బంధం ఉంది. అందులో ఒకటి బోధిసత్వుల పట్ల వారికి ఉన్న ప్రగాఢ గౌరవం. ప్రధాని మోదీ నాకు పెద్దన్న లాంటి వారు, ఆయన తన తెలివితేటలు, ధైర్యసాహసాలు, కరుణతో కేవలం పదేళ్లోనే భారత్ను ప్రగతి పథంలో నడిపించారు.సందేహం లేకుండా నేను మీలో ఒక




అన్నను చూసుకుంటున్నాను. మీరు ఎల్లప్పుడూ నా వెన్నంటి ఉంటూ నన్ను నడిపిస్తుంటారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఇండియాలో పెద్ద సంఖ్యలో ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. అలాగే భారత ఆర్థిక వ్యవస్థ కూడా ఉన్నత శిఖరాలకు చేరుకుంది. మోదీ నాయకత్వంలో భారతదేశం వికసిత్ భారత్గా మారుతోంది. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్ వంటివి ఇండియాకు మోదీ ఇచ్చిన బహుమతులు. నాయకత్వం అంటే బిరుదులు, పదవులు కాదు.. దార్శనికత, ధైర్యం, మార్పును ప్రేరేపించే సామర్థ్యం. నాయకత్వం అంటే పరివర్తన, సమాజాన్ని సంతోషకరమైన, సంపన్నమైన, శాంతియుతమైన భవిష్యత్తువైపు నడిపించడం. భూటాన్ దేశానికి ఇండియన్స్ నుంచి బలమైన మద్దతు, దాతృత్వం లభించింది. తమ దేశంలోని గెలెఫు మైండ్ఫుల్నెస్ సిటీ ప్రాజెక్ట్ను భారతీయులు సందర్శించాలి. అలాగే భూటాన్లో ప్రజా సేవ పరివర్తనలో తనకు ప్రధాని మోదీ వ్యక్తిగత మార్గదర్శకత్వం కావాలి" అంటూ భూటాన్ ప్రధాని టోబ్గే అన్నారు. ఆయన తన ప్రసంగాన్ని జైహింద్ అంటూ ముగించారు. టోబ్గే ప్రసంగం ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, టోబ్గే ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడూత.. టోబ్గేను తన సోదరుడిగా అభివర్ణించారు.

# సినిమా



## రామాయణ సినిమా సెట్?లో యష్.




కన్నడ రాకింగ్ స్టార్ యష్ గురించి చెప్పక్కర్లేదు. కేజీఎఫ్ 1, 2 సినిమాలతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకున్న యష్.. ఆ తర్వాత మాత్రం మరో సినిమా చేయలేదు. ప్రస్తుతం టాక్సిక్ సినిమాలో నటిస్తున్నాడు. కేజీఎఫ్ హిట్స్ తర్వాత యష్ నటిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ సినిమాతోపాటు హిందీలో రూపొందిస్తున్న రామాయణ సినిమాలోనూ నటిస్తున్నాడు. ఇందులో రావణుడి పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ గురించి ఇప్పుడు లేటేస్ట్ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరలవుతుంది. ఈ సినిమా షూటింగ్?లో ఎప్పుడూ పాల్గొంటాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ వచ్చింది. యష్ ఇప్పటికే 'రామాయణం' సినిమా షూటింగ్‌లో పాల్గొన్నాడు. ముంబైలో షూటింగ్ గ్రాండ్‌గా జరుగుతోంది.యష్ చాలా కాలంగా 'టాక్సిక్' సినిమా పనిలో బిజీగా ఉన్నాడు. ఇప్పుడు విరామం తీసుకుని ముంబై వెళ్ళాడు. ఫిబ్రవరి 21 నుండి అక్కడ 'రామాయణం' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. కాస్ట్యూమ్ టెస్ట్ 2 రోజులు జరిగింది. యుద్ధ సన్నివేశాలను చిత్రీకరించారని మీడియాలో వార్తలు వచ్చాయి.

బాలీవుడ్ చిత్రం 'రామాయణం' కు నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తున్నాడు. సీత పాత్రను నటి సాయి పల్లవికి ఇచ్చారు. ఈ మల్టీస్టారర్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. నివేదికల ప్రకారం రణబీర్ కపూర్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌లో 90 శాతం ఇప్పటికే పూర్తి చేసాడు. ముంబైలోని అక్సా బీచ్‌లో యుద్ధ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. తదుపరి సన్నివేశాలను స్టూడియోలోనే చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. గతంలో షూటింగ్ సమయంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి ఫోటోలు లీక్ అయ్యాయి. రావణుడి పాత్రలో యష్ ఫస్ట్ లుక్ చూడటానికి అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# వైట్ రైస్ కంటే బ్రౌన్ రైస్ ఎందుకు బెస్ట్..?



బ్రౌన్ రైస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో కణాలను రక్షించడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, క్యాన్సర్ నివారణలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ వండటం కొంచెం సమయం పట్టినా దీని ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చుకోవడం మంచిది.గుండె ఆరోగ్యం

బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గుండె జబ్బులను తగ్గిస్తుంది. బ్రౌన్ రైస్‌లో ఉండే లిగ్నాన్స్ రక్తపోటును అదుపులో ఉంచుతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ధమనులను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.జీర్ణక్రియబ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. పేగుల్లోని మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. దీనివల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్

బ్రౌన్ రైస్ తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ముఖ్యంగా అన్నవాహిక, కడుపు, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటివి తగ్గుతాయి. అయితే దీనిపై ఇంకా పరిశోధనలు జరగాలి.అధిక బరువు

చాలా మంది బరువు తగ్గడానికి అన్నం తినడం మానేస్తారు. కానీ బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లోని ఫైబర్ కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల ఆకలి తక్కువగా ఉంటుంది. ఇది బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది.యాంటీ ఆక్సిడెంట్స్బ్రౌన్ రైస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. దీనివల్ల శరీర కణాలు దెబ్బతినకుండా ఉ ంటాయి. వాపులు తగ్గుతాయి.ఎముకలకు బలంబ్రౌన్ రైస్‌లో మాంగనీస్ ఉంటుంది. ఇది ఎముకలకు చాలా మంచిది. ఎముకలు దృఢంగా ఉండటానికి సహాయపడుతుంది.షుగర్ లెవెల్స్బ్రౌన్ రైస్ డయాబెటిక్ పేషెంట్లకు మంచిది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. వైట్ రైస్ కంటే బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనది.జ్ఞాపకశక్తిజి బ్రౌన్ రైస్ తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపును తగ్గిస్తుంది.

# స్టన్నింగ్ లుక్‌తో ఎలక్ట్రిక్ బుల్లెట్ బండి..



రాయల్ ఎన్‌ఫీల్డ్ గతేడాది ఈఐసీఎంఏలో తన సరికొత్త ఎలక్ట్రిక్ సబ్-బ్రాండ్ 'ఫ్లయింగ్ ఫ్లీ' ను ప్రకటించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ తన తొలి ఆఫర్ అయిన సీ6 ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్‌ను ప్రదర్శించింది. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 మార్కెట్లోకి మార్చి 2026 నాటికి రానుందని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి.గోవిందరాజన్ క్యూ3 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఫలితాలన ప్రకటిస్తూ ఫ్లయింగ్ ఫ్లీ సీ6 గురించి వివరాలను పేర్కొంది. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 గురించి గోవిందరాజన్ మాట్లాడుతూ 2026 మొదటి త్రైమాసికం నాటికి ఇది మార్కెట్‌లోకి వచ్చే సమయం అవుతుందని స్పష్టం చేశారు.ఫ్లయింగ్ ఫ్లీ బ్రాండ్ అనేది రాయల్ ఎన్‌ఫీల్డ్ మొట్టమొదటి ఉప-బ్రాండ్ ఆర్‌ఈ కంటే భిన్నమైన గుర్తింపును అందిస్తుందని ఆ కంపెనీ ప్రతినిధులు వివరిస్తున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన ఆకాంక్షల కోసం ఒక సరికొత్త విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీనిని భారతదేశంలో తమిళనాడులోని వల్లం వడగల్‌లోని బ్రాండ్‌కు సంబంధించిన తయారీ కేంద్రంలో నిర్మించనున్నారు. మరిన్ని వివరాలను వెల్లడిస్తూ బి.గోవిందరాజన్ కొత్త ఎలక్ట్రిక్ వాహన ప్లాంట్‌లో బ్రాండ్ సంవత్సరానికి 1.5 లక్షల యూనిట్లను లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 అనేది పూర్తిగా కొత్త మరియు ఆధునిక అండర్‌పిన్నింగ్‌లతో కూడిన ఆర్‌ఈకు సంబంధించిన సాంప్రదాయ లైన్‌లతో కూడిన ఎలక్ట్రిక్ సిటీ బైక్ అని వివరించారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ సీ6 ధరను ప్రస్తావించనప్పటికీ ఈ బైక్ దాదాపు రూ. 2.5 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను ప్రీమియం ఎండ్‌లో ఉంచుతుందని పేర్కొంటున్నారు. ఇటీవల స్పానిష్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ తయారీదారు స్టార్క్‌ను రాయల్ ఎన్‌ఫీల్డ్ కొనుగోలు చేసింది. ఇది రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్‌కు సంబంధించిన ఈవీల మొత్తం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే సీ6 (క్రూయిజర్), ఎస్6 (స్క్రాంబ్లర్) స్టార్క్ ప్రస్తుతం అమ్మకానికి ఉన్న ఆఫర్‌ల నుంచి పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఫ్లయింగ్ ఫ్లీ బ్రాండ్, దాని ఆశయాల గురించి మరిన్ని వివరాలు రాబోయే రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తెలపనుంది.

# ఇంగ్లాండ్ రికార్డ్ స్కోర్ కే మెంటల్ ఎక్కించిన ఆస్ట్రేలియా.

2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించి తొలి విజయాన్ని నమోదు చేసింది. దీంతో, ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అతిపెద్ద లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా ఆస్ట్రేలియా రికార్డు సృష్టించింది. ఇంగ్లాండ్ కంగారూల ముందు 352 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియాజట్టు 15 బంతులు మిగిలి ఉండగానే చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఆస్ట్రేలియా తరఫున, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోష్ ఇంగ్లిస్ 120 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడి ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించారు.అంతకుముందు ఇంగ్లాండ్ జట్టు 351 పరుగులు చేసి, ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక స్కోరుగా నిలిచింది. కానీ ఆస్ట్రేలియా జట్టు 48వ ఓవర్‌లో ఈ రికార్డు లక్ష్యాన్ని సాధించడంతో ఇంగ్లాండ్ జట్టు కొన్ని గంటల పాటు ఈ రికార్డుకు అర్హులుగా నిలిచింది. అంతకుముందు, ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్కోరును ఛేదించిన రికార్డు పాకిస్తాన్ పేరిట ఉంది. 2023లో శ్రీలంకపై 345 పరుగుల లక్ష్యాన్ని పాకిస్తాన్ విజయవంతంగా సాధించింది.

ఆస్ట్రేలియా %జం% ఇంగ్లాండ్ మ్యాచ్‌లో మొత్తం 2 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి. అంతకుముందు, బెన్ డకెట్ 165 పరుగులు చేసి చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లాండ్ 351 పరుగులు చేయడంలో ముఖ్య భూమక పోషించారు. శనివారం లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 351 పరుగులు చేసింది. ఇది టోర్నమెంట్ చరిత్రలో అత్యధిక స్కోరు.కానీ, ఆస్ట్రేలియా తదుపరి ఇన్నింగ్స్‌లోనే ఈ రికార్డును అధిగమించింది. ఆస్ట్రేలియా తరఫున జోష్ ఇంగ్లిస్ 86 బంతుల్లో 120 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అలెక్స్ కారీ 63 బంతుల్లో 69 పరుగులు, మాథ్యూ షార్ట్ 66 బంతుల్లో 63 పరుగులు, మార్నస్ లాబుస్చాగ్నే 45 బంతుల్లో 47 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ తరఫున బెన్ డకెట్ సెంచరీ చేశాడు. అతను 143 బంతుల్లో 165 పరుగులు చేశాడు. డకెట్ ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. అతనితో పాటు జో రూట్ (68 పరుగులు) అర్ధ సెంచరీ సాధించాడు. జోస్ బట్లర్ 23 పరుగులు చేశాడు. ఆడమ్ జంపా, బెన్ ద్వార్షుయిస్ చెరో 2 వికెట్లు పడగొట్టారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..